
ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 338 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 16 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



## తెలుగు విశ్వవిద్యాలయానికి
# సురవరం పేరు!
### నేడు అసెంబ్లీలో బిల్లు

**హైదరాబాద్, మార్చి 15 (ప్రభాత ఉదయం):** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మారనుంది. ప్రముఖ కవి, ఉద్యమకారుడు, పరిశోధకుడు, తెలంగాణ వైతాళికుడిగా పేరుపొందిన సురవరం ప్రతాప్‌రెడ్డి పేరును ఆ వర్సిటీకి పెట్టనున్నారు. ఈ మేరకు తెలుగు విశ్వవిద్యాలయం చట్టానికి సవరణ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టారు. గత సెప్టెంబరు 20న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సురవరం పేరు పెట్టాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. పదో షెడ్యూల్‌లో ఈ వర్సిటీ ఉండటంతో ఇప్పటివరకు పేరు మార్చలేదు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో కేవలం తెలంగాణ విద్యార్థుల ..మిగతా 2లో

## రెండుసార్లు మాత్రమే సభకు వచ్చి
# రూ.57 లక్షల జీతం



### ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తులు కాదు
### బలహీన వర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం అవహేళన చేసింది
### గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా సీఎం వ్యాఖ్యలు

**హైదరాబాద్, మార్చి 15 (ప్రభాత ఉదయం):** గవర్నర్ ప్రసంగంపై చర్చకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుదీర్ఘ సమాధానం ఇచ్చారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలా ఉందని పదేళ్లు పాలించిన నేతలు మాట్లాడటం ఆశ్చర్యకరంగా ఉందని సీఎం అన్నారు. మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగాన్నే గవర్నర్ చదివి వినిపిస్తారని తెలిపారు. మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగం కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉంటుందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు తమ అజ్ఞానాన్నే గొప్ప జ్ఞానంగా భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం మహిళా గవర్నర్‌ను అవమానించిందన్న రేవంత్ రెడ్డి, తమ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను గౌరవిస్తుందన్నారు. ప్రజలకు మేలు చేసేందుకు సూచనలు ఇస్తే బడ్జెట్‌లో పెడతామని, అంతేకానీ అడ్డుకుంటాం వెళ్లిపోతామంటే ప్రజలు అసెంబ్లీలోనూ గుండు సున్నా ఇస్తారని వ్యాఖ్యానించారు.

**సభకు రాకుండానే రూ.57 లక్షల జీతం:** ప్రతిపక్షనేత కేసీఆర్ సభలో ఉన్నప్పుడే కృష్ణా జలాలపై చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. లెక్కలతో సహా చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని, తప్పు చేస్తే క్షమాపణ చెప్పేందుకు సిద్ధమన్నారు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు చాలని సంతకం పెట్టి తెలంగాణకు మరణ శాసనం రాసింది బీఆర్ఎస్ నేతలేనని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. నాలుగేళ్లలో పూర్తి చేయాల్సిన ఎస్ఎల్‌బీసీని పదేళ్లయినా పూర్తి చేయకుండా నల్గొండకు అన్యాయం చేశారని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 8 మంది మరణానికి బీఆర్ఎస్ కారణం కాదా అని ..మిగతా 2లో



## కేసీఆర్ అసెంబ్లీకి వస్తే
# కృష్ణా జలాలపై చర్చ పెడదాం
### కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

**హైదరాబాద్, మార్చి 15 (ప్రభాత ఉదయం):** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయలసీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ..మిగతా 2లో

## 214 మంది పాక్ సైనికులను హతమార్చాం
### బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన



2

## రెండోసారి మళ్లీ నేనే ముఖ్యమంత్రిని
### చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి
### మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 15 (ప్రభాత ఉదయం):** రెండో సారి కూడా తానే ముఖ్యమంత్రి అవుతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనమండలి వాయిదా అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'మొదటి సారి భారాసపై వ్యతిరేకతతో ఓటు వేశారు. రెండో సారి మా మీద నమ్మకంతో ప్రజలు ఓటేస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తా. ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసి ప్రజల వద్దకు వెళతాం. సంక్షేమ పథకాల లబ్దిదారులే మా ఓటర్లు అని అన్నారు. నేను పనిని నమ్ముకొని ముందుకు వెళ్తున్నా. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం అన్నారు.. 25 లక్షల మందికిపైగా ..మిగతా 2లో



## బీజేపీ సిద్ధాంతాలకు
# కట్టుబడి ఉన్నాం
### జాకీ పెట్టిలేపినా బీఆర్ఎస్ లేవదు: బండి సంజయ్

కరీంనగర్,మార్చి15(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో పాలన అదుపు తప్పిదని.. కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై బండి సంజయ్ స్పందించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు.. బీజేపీని అడిగే ఇచ్చారా అని ప్రశ్నించారు. పంటలు ..మిగతా 2లో

## తెలంగాణ కోసం పదవులు
# వదులుకున్న చరిత్ర మాది
### పదవుల కోసం వెంపర్లాడిన వ్యక్తి ఉత్తమ్: హరీష్ రావు



**హైదరాబాద్, మార్చి 15 (ప్రభాత ఉదయం):** గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సమాధానం ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రసంగంపై మాజీ మంత్రి హరీశ్ విమర్శలు గుప్పించారు. అటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై విమర్శలు చేశారు. అసెంబ్లీ లాబీలో మాట్లాడిన ఆయన.. పోతిరెడ్డిపాడుపై తాము 40 రోజులు కొట్లాడామని చెప్పారు. కిరణ్ కుమార్‌రెడ్డి తనకు మంత్రి పదవి ఇస్తాడనే ఆశతో ఉత్తమ్ కుమార్‌రెడ్డి నోరు మూసుకున్నాడని అన్నారు. తెలంగాణ హక్కుల కోసం పదవులు వదులుకున్న చరిత్ర తమదని, ద్రోహ చరిత్ర ఉత్తమ్‌దని చెప్పారు. కృష్ణా జలాలకు సంబంధించి సెక్షన్ 3 తీసుకొచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు అన్నారు. కృష్ణా జలాల కోసం పోరాడింది తామని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వ్యతిరేకించింది తామేనని చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో పంటలు ఎండడానికి కారణం కాంగ్రెస్ పార్టేనని ఆరోపించారు. వారి చేతగాని తనంవల్ల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఉత్తమ్ తప్పులు మాట్లాడి సభను తప్పు దోవ పట్టించారని ఆరోపించారు. ఙ్గా÷శిఇ గురించి నాడు కాంగ్రెస్ నేతలు మాట్లాడలేదని, పులిచింతల నిర్వాసితులకు తాము సహాయం చేశామని చెప్పారు. రాష్టాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలను ఖండిస్తూ తాము ఆయన ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేశామని తెలిపారు. కేసీఆర్ సభలో ప్రతిపక్ష నాయకుడని, ఆయనను అగౌరవపర్చడం సబబు కాదని సూచించారు. తమకు స్పీకర్ మైక్ ఇవ్వలేదని, సభలో ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని కోరామని అన్నారు. కానీ రేవంత్‌రెడ్డి విజ్ఞత, సంస్కారం లేకుండా ..మిగతా 2లో



## రాజాసింగ్ మరోసారి
# సంచలన వ్యాఖ్యలు
### రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే అసదుద్దీన్ దేశం వదిలిపోయేలా చేస్తామని ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్, మార్చి 15 (ప్రభాత ఉదయం):** బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా చేస్తామని హెచ్చరించారు. లేదా నేను బీజేపీలో జాయిన్ అవుతానని అసదుద్దీన్ ఒవైసీ తమ నేతల కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. రంజాన్ సందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ లేనిపోని కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. యూపీ తరహాలో తెలంగాణలో కూడా జమ్మికి నమాజ్ చేస్తే బాగుంటుంది అన్న యోగి ఆదిత్య నాథ్ మాటలకు అసదుద్దీన్ ఒవైసీకి కౌంటర్ ఇచ్చారు. నిన్న హోలీ ప్రశాంతంగా జరగకుడదని అసద్దుద్దీన్ ఒవైసీ కుట్ర చేశారని ధ్వజమెత్తారు. కమ్యూనల్ వయొలెన్స్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని అసదుద్దీన్ ఒవైసీ చూస్తున్నారని రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అసదుద్దీన్ ఒవైసీ మెంటల్ అయిపోయిండు.. రేవంత్ రెడ్డి గారు మీ కొత్త దోస్తులకు మెంటల్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేపియండి' అని రాజాసింగ్ సెటైర్లు గుప్పించారు.



పుస్తకం ఆవిష్కరిస్తున్న తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్

డాక్టర్ సుదర్శన్ రచించిన పుస్తకం స్ఫూర్తిదాయకం: తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్

## నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ ఇన్ అకాడమిక్ లైబ్రరీస్ ఇన్ ఇండియా పుస్తక ఆవిష్కరణ

హైదరాబాద్,మార్చి15(ప్రభాత ఉదయం) ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ సైన్స్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.సుదర్శన్ రావు రచించిన పుస్తకం స్ఫూర్తిదాయకమనిరాసిన పుస్తకం తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు.శనివారం నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ ఇన్ అకాడమిక్ లైబ్రరీస్ ఇన్ ఇండియా పుస్తక ఆవిష్కరణ సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ పాల్గొని పుస్తకాన్ని ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ డాక్టర్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.సుదర్శన్ రావు రాసిన పుస్తకంలో ఆయన తన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అనేక స్ఫూర్తిదాయక విషయాలను పంచుకున్నారన్నారు. ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదివి నూతన ప్రోత్సాహాన్ని,ఉత్సాహాన్ని పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తే కృష్ణా జలాలపై చర్చ పెడదాం

మొదటి పేజీ తరువాయి...

సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్ట్ పనులే చేపట్టలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సానుభూతి చూపించాల్సిన బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ మండిపడ్డారు. 'మీ స్ట్రేచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదా. బీఆర్ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉందని అన్నా.. తప్పేముంది. నేను కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీష్ రావు విమర్శిస్తున్నారు. కేసీఆర్ వందేళ్లు జీవించి ప్రతిపక్షంలోనే ఉండాలని కోరుకుంటున్నా' అంటూ సీఎం వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వానికి ప్రజాస్వామ్య విలువలు పాటించలేదని విమర్శించారు. మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం అవమానించిందన్నారు. గవర్నర్ ప్రసంగం గాంధీభవన్‌లో కార్యకర్త ప్రసంగంలా ఉందని కొందరు తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉ ఒడదని.. తమ కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాపాలన అని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తి కాదన్నారు. బలహీనవర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అవహేళన చేసిందంటూ వ్యాఖ్యలు చేశారు సీఎం. అయితే సీఎం మాట్లాడుతున్న సమయంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం ప్రసంగాన్ని వినబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నానే మిగులుతుందంటూ ఎద్దేవా చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన అంశాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయని తెలిపారు. కనీస అవగాహన లేకుండా విపక్ష నేతలు మాట్లాడుతున్నారన్నారు. ప్రజల కోసం విపక్షాలు సూచనలు చేస్తే స్వీకరిస్తామన్నారు. గత ప్రభుత్వం కేబినెట్ ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగం ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు గవర్నర్ వ్యవస్థపై నమ్మకం లేదన్నారు. అప్పులతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. మొదటి ఏడాదిలోనే రూ.20 వేల కోట్లకుపైగా రుణమాఫీ చేశామన్నారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామన్నారు. రైతుల నుంచి ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తామని వెల్లడించారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. గతంలో ఎక్కడ పంట పండినా కాళేశ్వరం వల్లే అన్నారని.. కానీ కాళేశ్వరం నీళ్లు లేకున్నా రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిందని తెలిపారు. గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేసిందన్నారు. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ అనలేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

## తెలంగాణ కోసం పదవులు వదులుకున్న చరిత్ర మాది

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడారని హరీశ్‌రావు అన్నారు. ఇంత నీచపు మాటలు మాట్లాడే సీఎంను తానెప్పుడూ చూడలేదని చెప్పారు. ఉత్తమ్ కుమార్ పచ్చి అబద్దాలు మాట్లాడారని, కృష్ణా జలాలలో అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీనని ఆరోపించారు. విద్యాసాగర్ వెళ్లి తాత్కాలికంగా ఒప్పందం చేసుకున్నారని, అప్పుడు ప్రాజెక్టులు లేక 299 టీఎంసీలకు ఒక్క సంవత్సరానికి ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. తెలంగాణ అధికారులు ఈ సంవత్సరం ఎందుకు ఒప్పుకున్నారని ప్రశ్నించారు. అప్పుడు పోతిరెడ్డిపాడు కోసం 40 రోజులు అసెంబ్లీని స్తంభింపజేసింది తామేనని మాజీ మంత్రి చెప్పారు. నాడు పదవుల కోసం ఉత్తమ్ పెదవులు మూసకున్నారని, తెలంగాణకు ద్రోహం చేసి ఉత్తమ్ మంత్రి అయ్యారని విమర్శించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి చంద్రబాబు వద్ద భోజనం చేసి కృష్ణ నీటిని అప్పగించారని ఆరోపించారు.

## రెండోసారి మళ్లీ నేనే ముఖ్యమంత్రిని

మొదటి పేజీ తరువాయి...

రైతులకు రుణమాఫీ జరిగింది. కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తాం. వారంతా ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు మాకే వేస్తారు. గతంలో నేను చెప్పింది జరిగింది.. భవిష్యత్‌లోనూ నేను చెప్పిందే జరుగుతుంది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు వందశాతం బకాయిలు చెల్లిస్తాం. ఆదాయాన్ని పెంచి..పేదలకు పంచడమే మా విధానం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల వద్దకు వెళతానని ఆయన శాసనమండలిలో మీడియాతో ముచ్చటించిన సందర్భంలో అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని రేవంత్ చెప్పారు. . తాను పనిని నమ్ముకుని ముందుకు వెళుతున్నానని, సంక్షేమ పథకాల లబ్దిదారులే తమ ఓటర్లని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు ప్రజలు తనను నమ్మి మళ్లీ గెలిపిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణలో కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తానని సీఎం హామీ ఇచ్చారు. మహిళలు ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు తమకే వేస్తారని సీఎం నమ్మకంగా చెప్పారు. గతంలో తాను చెప్పిందే జరిగిందని, భవిష్యత్?లో కూడా తాను చెప్పిందే జరుగుతుందని రేవంత్ చెప్పారు. జనాభా లెక్కలపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2027లో జనాభా లెక్కలు నోటిఫై చేస్తారని అంటున్నారని సీఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ప్రజలు తమకు ఓటేసినా, రెండోసారి తమపై ప్రేమతో ఓటు వేస్తారని సీఎం రేవంత్ చెప్పడం గమనార్హం.

# రెండుసార్లు మాత్రమే సభకు వచ్చి రూ.57 లక్షల జీతం

మొదటి పేజీ తరువాయి...

ప్రశ్నించారు. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టులను పదేళ్లయినా ఎందుకు పూర్తి చేయలేదన్నారు. తమ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వెళ్లిపోయారన్నారు. కేసీఆర్ 15 నెలల్లో రెండుసార్లు మాత్రమే సభకు వచ్చారన్నారు. కేసీఆర్ రూ.57 లక్షల 84 వేల 124 జీతభత్యాలు తీసుకొని ప్రజలను వారి ఖర్మకు వదిలేశారని ఆరోపించారు. రోజా రొయ్యల పులుసు తిని విశ్వాసం చూపిన కేసీఆర్-రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరును పడావు పెట్టారన్నారు.

బీఆర్ఎస్ నేతలకు రాష్ట్ర అభివృద్ధి పట్టదా? : భావోద్వేగంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రయత్నిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టీసీ అద్దె బస్సులు, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, ఉపాధి హామీ కూలీలకు ఆర్థిక సాయం చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. యూనివర్సిటీల వీసీల నియామకాల్లో సామాజిక న్యాయం చేసింది తామేనని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విలాసవంతమైన జీవితాలకు భంగం కలిగించినందుకు తనపై బీఆర్ఎస్ నేతలకు కోపం ఉండొచ్చు కానీ, కుల దురంహంకారం ప్రదర్శించడం న్యాయమా అని సీఎం వ్యాఖ్యానించారు. గవర్నర్, స్పీకర్‌ను గౌరవించకుండా ఏకవచనంతో సంబోధించడమే కాకుండా సమర్థించుకుంటూ ధర్నాలు చేయడం ఎక్కడి న్యాయమన్నారు. బీఆర్ఎస్ నేతలకు కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లు, దావత్‌లు ఇచ్చే దోస్తులు తప్ప రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు.

### స్టేచర్‌పై ఉన్న తాపత్రాయం తెలంగాణ ఫ్యూచర్‌పై లేదా? :

నోటిఫికేషన్లు ఇచ్చామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నేతలు, పదేళ్లలో ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయలేదన్నారు. దేశంలో ఏడాదిలోనే 57 వేల 924 ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం తమదేనన్నారు. నిరుద్యోగితను 22.9 నుంచి 18.1 శాతానికి తగ్గించిన చరిత్ర తమదేనన్నారు. సుమారు 25 లక్షల మంది రైతులకు రూ.20 వేల 617 కోట్ల రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ప్రాజెక్టులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కార్మికులు చనిపోయినా, పంటలు ఎండిపోయినా బీఆర్ఎస్ నేతలు పైశాచికానందం పొందుతున్నారన్నారు. స్టేచర్‌పై ఉన్న తాపత్రాయం తెలంగాణ ఫ్యూచర్‌పై లేదా అని సీఎం ప్రశ్నించారు. స్టేచర్ కులానికి ఉండదన్నారు. బీఆర్ఎస్ మార్చురీలో పడనుందని తాను వ్యాఖ్యానిస్తే, కేసీఆర్‌ను అన్నట్లు ప్రచారం చేస్తున్నారన్నారు. కేసీఆర్ వందేళ్లు బతికి ప్రతిపక్షంలో ఉండాలని, తాము అధికారంలో ఉండాలని కోరుకుంటున్నామన్నారు.

### 17న కులగణనపై చర్చ :

అప్పులపై చర్చకు సిద్ధమని, ఎన్ని అబద్దాలు చెప్పయినా కేసీఆర్ తనను ఓడించవచ్చునని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి వచ్చిన అప్పులు, వడ్డీలు తీర్చేందుకు అప్పులు తీసుకురావాల్సి వస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.లక్ష 58 వేల 41 కోట్లు అప్పు తెచ్చినట్లు వెల్లడించిన సీఎం, అందులో గత ప్రభుత్వం చేసిన రూ.88 వేల 591 కోట్లు, వాటిపై వడ్డీ రూ.64 వేల 768 కోట్లు తీర్చినట్లు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రానికి రూ.7 లక్షల 38 వేల 707 కోట్ల అప్పులు ఉన్నాయని తెలిపారు. పారదర్శకంగా ఉంటామని, అబద్ధాలు చెప్పమన్నారు. ఈ నెల 17న కులగణనపై అసెంబ్లీలో చర్చ జరగనుందని, సమగ్ర సర్వేకు సంబంధించిన వివరాలన్నీ సభ ముందుంచుతామన్నారు.

### రాష్ట్రాల సీఎంలకు ప్రధాని పెద్దన్న లాంటి వారే

తమ ప్రభుత్వంపై ప్రజల్లో కోపం ఎందుకు ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 1000 మెగా వాట్ల సౌర విద్యుత్ నిర్వహణ, 1000 ఆర్టీసీ బస్సులు ఇచ్చినందుకా? యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు, స్కిల్ యూనివర్సిటీ పెట్టినందుకా? ఇందిరమ్మ ఇళ్లు కట్టినందుకా? రుణమాఫీ చేసినందుకా? అని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే దిల్లీకి వెళుతున్నానని, గోలీలు ఆడేందుకు కాదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దిల్లీకి ఇప్పటి వరకు 32 సార్లు వెళ్లానన్న సీఎం, అవసరమైతే ఇంకో 300 సార్లు వెళ్తానన్నారు. ప్రధానిని, కేంద్రమంత్రులను అనేక సార్లు కలిసినట్లు తెలిపారు. రాష్ట్రాల సీఎంలకు ప్రధాని పెద్దన్న లాంటి వారేనని పునరుద్ఘాటించారు. చెరువులను పునరుద్ధరిస్తుంటే రియల్ ఎస్టేట్ పడిపోయిందని ప్రచారం చేస్తున్నారన్నారు.

### ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే పాతరేస్తాం

సోషల్ మీడియాపై సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. జర్నలిస్టు ముసుగులో ట్యూబ్ పెట్టుకొని ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదని స్పష్టం చేశారు. తనను విమర్శించి విశ్లేషిస్తే ఇబ్బంది లేదని, కానీ తన భార్య, బిడ్డలను తిడితే ఎవరినీ వదలమని, పాతరేస్తామని ఘాటుగా హెచ్చరించారు. ప్రజా జీవితంలో ఉన్నంత మాత్రాన ఆత్మగౌరవాన్ని చంపుకోలేనన్న రేవంత్ రెడ్డి, హద్దు దాటితే ఊరుకునేది లేదన్నారు. ఇలాంటి వాటిని క్షమించేది లేదని, విశృంఖలత్వాన్ని ఆపాల్సిందేనని, జర్నలిస్టు అంటే ఎవరో నిర్వచనాన్ని జర్నలిస్టు సంఘాలు ఖరారు చేయాలని సీఎం కోరారు. స్వీయ నియంత్రణతో పాటు రాజ్యాంగపరమైన నియంత్రణ కూడా అవసరమేనని, అవసరమైతే చట్టాలను సవరిస్తామని, కొత్త చట్టం చేస్తామన్నారు.



# 214 మంది పాక్ సైనికులను హతమార్చాం

## బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన

**న్యూఢిల్లీ, మార్చి 15 (ప్రభాత ఉదయం):** పొరుగుదేశం పాకిస్థాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జాఫర్ ఎక్స్‌ప్రెస్ నుంచి బందీలుగా అదుపులోకి తీసుకున్న 214 మంది పాక్ సైనికులను హతమార్చినట్లు బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ తాజాగా ప్రకటించింది. తమ రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని పాక్ ఆర్మీకి విధించిన 48 గంటల గడువు శుక్రవారంతో ముగిసినట్లు పేర్కొంది. పాక్ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో బందీలుగా అదుపులోకి తీసుకున్న 214 మంది పాక్ సైనికులను చంపేసినట్లు ప్రకటించింది. క్వెట్టా నుంచి పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బలోచిస్తాన్ రెబల్స్ మంగళవారం హైజాక్ చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో 440 మంది ప్రయాణికులు ఉన్నారు. దాంట్లో 21 మంది పౌరులు, నలుగురు సైనికులు మృతిచెందారు. అయితే జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను హైజాక్ చేసిన తీవ్రవాదులందిరినీ హతమార్చి బందీలను విడుదల చేసినట్టు పాకిస్థానీ సైన్యం బుధవారం ప్రకటించింది. 30 గంటల ఆపరేషన్ తర్వాత 33 మంది తీవ్రవాదులను కాల్చివేశామని, 21 మంది ప్రయాణికులు, నలుగురు పాకిస్థానీ సైనిక సిబ్బంది కూడా మరణించారని పాక్ ప్రకటించింది. జాఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ ఘటనలో తమ ఆపరేషన్ ముగిసిందని పాక్ సైన్యం చేసిన ప్రకటనను బలూచ్ లిబరేషన్ ఖండించింది. తప్పుడు ప్రచారం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించేందుకు పాకిస్థానీ సైన్యం ప్రయత్నిస్తోందని బీఎల్‌ఏ ఆరోపించింది. ఖైదీల మార్పిడికి తాము ప్రతిపాదించగా పాకిస్థాన్ చర్చలకు నిరాకరించి తన సైనికులను గాలికి వదిలేసిందని గ్రూపు ఆరోపించింది. యుద్ధ క్షేత్రంలో వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు స్వతంత్ర జర్నలిస్టులను పంపాలని పాక్ ప్రభుత్వానికి బీఎల్‌ఏ ప్రతిపాదించింది. తమ సభ్యులకు, పాకిస్థాన్ భద్రతా సిబ్బందికి మధ్య భీకర పోరు కొనసాగుతోందని, పాకిస్థానీ దళాలు భారీ నష్టాన్ని చవిచూస్తున్నాయని బీఎల్‌ఏ వెల్లడించింది. పాకిస్థానీ సైన్యం యుద్ధ రంగంలో గెలిచింది కాని బందీలను విడుదల చేసింది కానీ లేదని బీఎల్‌ఏ తెలిపింది.

## తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం పేరు!

మొదటి పేజీ తరువాయి...

ప్రవేశాలకు మాత్రమే నోటిఫికేషన్‌ను పరిమితం చేశారు. ఈ క్రమంలో 1985 డిసెంబరు 2న స్థాపించిన ఈ వర్సిటీ పేరు మార్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇదీ సురవరం నేపథ్యం.. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడుకు చెందిన సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28న జన్మించారు. ఆయన మద్రాస్ ప్రెసిడెన్సీ కళాశాలలో న్యాయవాద విద్య అభ్యసించారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు పొందారు. 1952లో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా హైదరాబాద్ స్టేట్ శాసనసభకు ఎన్నికయ్యారు. తరువాత ఏడాదే 1953 ఆగస్టు 25న ఆయన మృతిచెందారు. ఆయన రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్రకు 1955లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది.

## డంపింగ్ యార్డు రద్దు కోసం ఆందోళన

### 39వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు

సంగారెడ్డి, మార్చి 15 (ప్రభాత ఉదయం): 39 రోజులుగా డంపింగ్‌యార్డు రద్దుపై ఆందోళనలు, నిరహారదీక్షలు చేస్తున్న సర్కారు స్పందించకుండా మౌనంగా ఉందని రైతు జేఏసీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి సర్కారుపై ధ్వజమెత్తారు. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ సవిరీపంలో జీహెచ్‌ఎంసీ అధికారులు రాంకీ సంస్థచే ఏర్పాటు చేయిస్తున్న డంపింగ్‌యార్డును వెంటనే రద్దు చేయాలని చేస్తున్న రిలేనిరహారదీక్షలు గుమ్మడిదల, నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల్లో శనివారానికి 39వ రోజుకు చేరుకున్నాయి. గుమ్మడిదలలో కానుకుంట గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరహారదీక్ష చేపట్టారు. నల్లవల్లిలో రైతు మహిళా సంఘాల సభ్యులు రిలే నిరహారదీక్ష చేపట్టారు. కొత్తపల్లిలో గ్రామయువకులు దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా రైతు జేఏసీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్యారానగర్ డంపింగ్‌యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గుమ్మడిద మండల వ్యాప్తంగా 13 గ్రామాల ప్రజలు, అఖిలపక్షాల పార్టీల నాయకులు, అన్ని కులసంఘాలు, యువజన సంఘాలు డంపింగ్‌యార్డుకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఆందోళనలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడిదల మండల ప్రజల ఓపికను పరీక్షించోద్దని హెచ్చరించారు. ఇకనైనా రాష్ట్ర సర్కారు, జిల్లా యంత్రాంగం స్పందించి డంపింగ్‌యార్డును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు జేఏసీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, పుట్ట నర్సింగ్‌రావు, మందభాస్కర్‌రెడ్డి, సురభి నాగేందర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్, నక్క వెంకటేశంగౌడ్, కాలకంటి రవీందర్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు సదానందరెడ్డి, మంద బలరాంరెడ్డి, ఆంజనేయులు యాదవ్, కుమ్మరి ఆంజనేయులు, కొరివి సురేశ్, మన్నెరామకృష్ణ, కొత్తపల్లి మల్లేశ్‌గౌడ్, దేవేందర్‌రెడ్డి, రాజుగౌడ్, రైతు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వాస్తవాలు చెబితే బీఆర్ఎస్ తట్టుకోవడం లేదు

### అందుకే ఆగీ చేయాలని చూస్తున్నారు: మంత్రి సురేఖ

**హైదరాబాద్, మార్చి 15 (ప్రభాత ఉదయం):** తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకోవడానికి బీఆర్ఎస్ భయపడుతోందని, ప్రజల ముందు తాము చేసిన తప్పులు బయటపడుతాయనే భయంతోనే అసలు విషయాలను దాచిపెట్టాలని ప్రయత్నిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో అడ్డుపడుతూ బీఆర్ఎస్ సభ్యులు అనవసరంగా అర్థం లేకుండా వ్యవహరించడం సబబు కాదని, ప్రజలు ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని అన్నారు. 'బీఆర్ఎస్ సభ్యులు నిజాలను తెలుసు కోవాలంటే భయపడుతున్నారు. వారికీ వాస్తవాలు ఎదుర్కొనే ధైర్యం లేదు. అందుకే అసలు విషయాలను వినకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు,' అని కొండా సురేఖ అన్నారు. 'సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించడం సరైంది కాదు. నిరసన తెలుపాలంటే వాకౌట్ చేసి వెళ్లాలి, కానీ సభలోనే అరుస్తూ నినాదాలు చేయడం అసంబద్ధం. ఇది అసలు ప్రజాస్వామ్యానికి తగిన విధానం కాదని ఆమె అన్నారు.

అంతకుముందు, సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలిలో ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విస్తృతంగా నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడిరది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక విషయాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయన ప్రసంగానికి అడ్డు తగిలేందుకు బీఆర్ఎస్ సభ్యులు ప్రయత్నించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.

'నిజాలను దాచిపెట్టాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు. సభను అడ్డుకునే ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు,' అని కొండా సురేఖ హెచ్చరించారు. 'ఇకనైనా బీఆర్ఎస్ సభ్యులు తమ వైఖరిని మార్చుకోవాలి. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ సభా విధులను కాపాడాలి.' అని ఆమె అన్నారు.

## బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం

మొదటి పేజీ తరువాయి...

ఎందుతుంటే కాంగ్రెస్‌కు పట్టదా అని నిలదీశారు. బీఆర్ఎస్‌ను జాకీ పెట్టి లేపినా ఇక లేవదని విమర్శించారు. డిలీమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు. ఒక వర్గం, ప్రాంతం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు. కేంద్రం ప్రకటన చేయకముందే ప్రతిపక్షాలు హడావుడి చేస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారిందని బండి సంజయ్ ఆరోపించారు.

## రాజేంద్రనగర్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న

# హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ



రాజేంద్రనగర్ కు వచ్చిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి భారీ పూలమాల వేసి స్వాగతం పలికిన మహ్మద్ ముర్తుజా అలీ



ప్రార్థనలో పాల్గొన్న అసదుద్దీన్ ఓవైసీ, మహ్మద్ మూర్తుజా అలీ, ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్

బుద్వేల్, మార్చి15(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లో మజ్లిస్ నాయకుడు మహ్మద్ ముర్తుజా అలీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ పాల్గొన్నారు. వందలాది సంఖ్యలో ముస్లీం సోదరులు, మజ్లిస్ నాయకులు పాల్గొన్న ఈ ఇఫ్తార్ విందులో అసదుద్దీన్ ఓవైసీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మజ్లిస్ పార్టీ అదినేతగా రాజేంద్రనగర్ కు ఆసదుద్దీన్ ఓవైసీ రావడం మొదటి సారి కావడంతో ఆయనను ఆ పార్టీ నాయకుడు మహ్మద్ ముర్తుజా ఆలీ భారీ పూలమాలతో సన్మానించి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మహ్మద్ ముర్తుజా అలీ మాట్లాడుతూ, ప్రతి రంజాన్ లో రాజేంద్రనగర్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తు వస్తున్నామన్నారు. శనివారం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ రావడం సంతోషంగా ఉందన్నారు. ఆయన రాక మాలో మరింత ఆత్మ స్థైర్యాన్ని పెంచిందన్నారు. ఆనంతరం అసదుద్దీన్ ఓవైసీ మగ్రిబ్ నమాజు లో పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమం డలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్, మజ్లిస్ నాయకులు నవాజుద్దీన్, తో పాటు పెద్ద సంఖ్యలో ముస్లిం నాయకులు, మతపెద్దలు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా డీఎం హెచ్ఓ డాక్టర్ వేంకటేశ్వర్ రావు

## ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లాలో కుష్టువ్యాధి లక్షణాలు కలిగి ఉన్న వారి గురించి సర్వే

బుద్వేల్ మార్చి15(ప్రబాత ఉదయం): ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కుష్టు వ్యాధి పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు తెలిపారు. శనివారం శివరాంపల్లిలోని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో బాగంగా కుష్టువ్యాది గుర్తింపు ఉద్యమంలో పాల్గొనే జిల్లా స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలు ఉదయం 9గంటల లోపు జిల్లాలో వారికి కేటాయించిన ప్రాంతాలలో కుష్టు వ్యాధి లక్షణాలపై సర్వే చేయాల్సి ఉంటుందన్నారు. ఎవరికైన కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పాపారావు, జిల్లా పారా మెడికల్ అధికారి సులోచన తదితరులు పాల్గొన్నారు.




కాన్షీరాం చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

## రాజ్యాధికారం ద్వారానే అణగారిన వర్గాలకు మేలు అని చాటి చెప్పిన కాన్షీరాం

బుద్వేల్, మార్చి15(ప్రబాత ఉదయం) : రాజ్యాధికారం ద్వారానే అణగారిన వర్గాలకు మేలు జరుగుతుందని నమ్మి ఆ సిద్ధాంతాన్ని ఉత్తరప్రదేశ్ లో ప్రవేశపెట్టి విజయం సాదించిన గొప్ప నేత దివంగత కాన్షీ రాం అని పలువురు దళిత సంఘాల నాయకులు కొనియాడారు. రాజేం ద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యం లో శనివారం రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో కాన్షీ రాం జయంతి ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.శ్రీరాములు, పి.జీవన్ దాస్, వనం నర్సింహ్మా, గోల్కొండ రాజు, పచ్చ శ్రీనివాస్, పంబాల రాజు, మంత్రి చంద్రశేఖర్, పచ్చ నర్సింగ్ రావు, దాసరి రమేశ్, మంగళారం శ్రీనివాస్, గొడుగు సంజీవ, వీర్లపల్లి నవీన్, పత్యార నర్సింహ్మా, బండారి సుదర్శన్, గోల్కొండ యాదయ్య, ఎ.బాబురావు, ఎడ్లకాడి చంద్రశేఖర్, బర్ల సుమన్, కె.గౌతమ్, ఎ. ఆనిల్ కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్

## సకాలంలో ఆస్తి పన్నును చెల్లించాలి

### ఆస్తి పన్ను బకాయిలను ఈ నెలలో చెల్లిస్తే బకాయిలపై ఉన్న వడ్డీలో 90శాతం రాయితీ

బుద్వేల్, మార్చి15(ప్రభాత ఉదయం): ఆస్తి పన్నును సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధి కి సహకరించాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ తెలిపారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఆస్తి పన్ను పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎవరికైన ఆస్తి పన్ను ఎక్కువగా వచ్చినా, అస్తి పన్నులో పేరు మార్చుకోవాలన్నా, ఇతర సమస్యలుంటే నేరుగా అధికారులను కలసి పరిష్కరించుకునేలా ప్రతి శనివారం అస్తి పన్ను పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అస్తి పన్ను బకాయిలు ఉన్న వారు ఈ నెల 31లోగా పూర్తిగా ఆస్తి పన్ను బకాయిలు చెల్లించినట్లయితే వారికున్న బకాయిలపై వేసిన వడ్డీలో 90శాతం మినహాయింపు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగు చేసుకోవాలన్నారు.




## శ్రీ వెంకటేశ్వర స్వామీ వారిని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, మార్చి15(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ శనివారం తిరుమల తిరుపతి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకున్నారు. అందరు బాగుండాలని మ్రొక్కుకున్నట్లు తెలిపారు. స్వామీ వారి ని దర్శించుకోవడం వల్ల మంచి జరుగుతుందని, అందుకే ప్రతి నెల తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామీ వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని పూజలు చేస్తున్నామన్నారు.



వీవర్స్ కాలనీలో మురుగునీటి కాలువను పరిశీలిస్తున్న సిపిఎం మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్

## పాలకులు మారిన అభివృద్ధికి నోచుకోని వివర్స్ కాలని

### సిపిఎం మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్

కొత్తకోట, మార్చి 15(ప్రభాత ఉదయం) మున్సిపాలిటీ పరిధిలోని వివర్స్ కాలనీలో సంవత్సరాలు గడిచిన పాల కులు, ప్రభుత్వాలు మారిన అభివృద్ధికి నోచుకోవడం లేదని సిపిఎం మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ఆరోపించారు. శనివారం పట్టణ వీవర్స్ కాలనీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో సర్వే నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... గత 35 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న చేనేత కార్మికులకు పెన్షన్ సౌకర్యం పక్క గృహాల నిర్మాణం బీటీ రోడ్డు డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టకపోవడంతో కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆరోపించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ద్వారా వాటర్ ట్యాంక్, డ్రైనేజీ నిర్మాణం కమ్యూనిటీ హాల్ నిర్మించారని అన్నారు. 30 సంవత్సరాలు పైబడిన డ్రైనేజీ నిర్మాణం కూలిపోవడంతో మురుగునీరు చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ పడడంతో దుర్వాసన దోమలు బెడద అధికంగా ఉ ందని చెప్పారు. ఊరు చివర ఉన్న మాకు ప్రభుత్వం ద్వారా ఎలాంటి సదుపాయాలు కల్పించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వము మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఐదు లక్షలు కేటాయించామని హామీ ఇచ్చారని ఇప్పటికి అభివృద్ధికి నోచుకోవడం లేదని బి టి రోడ్డు నిర్మాణం కొరకు నిధులు విడుదల అయ్యాయని చెప్పడం, పనులు ఇంతవరకు చేపట్టకపోవడంతో మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా పక్క గృహాలను నిర్మించాలని బి టీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని చేనేత రుణాలను మాఫీ చేస్తామని నేటికి నెరవేర్చకపోవడం దారుణమని చెప్పారు. జిపి ద్వారా నల్ల కలెక్షన్లు పాతవి తొలగించడం జరిగిందని అయినా మున్సిపాలిటీ అధికారులు 2016 నుండి నల్ల బిల్లులు చెల్లించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని నల్ల కలక్షనే లేవు బిల్లు ఎలా చెల్లించాలని పలువురు కాలనీ వాసులుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి రాములు, డి సత్యనారాయణ, వై రాజు,డి శేఖర్, జే నరసింహులు,కే శరత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చెట్టిగారి వసంతరావు మృతి



చెట్టిగారి వసంతరావు

బుద్వేల్, మార్చి15(ప్రభాత ఉదయం): హైదర్ గూడ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, అలీ పోచమ్మ దేవాలయం ధర్మకర్త చెట్టిగారి వసంతరావు(80) శనివారం హైదర్ గూడలోని తన నివాసంలో మరణించారు. ఆయన మరణవార్త గురించి తెలుసుకున్న పులువురు నాయకులు చెట్టిగారి వసంతరావు భౌతిక కాయంను దర్శించుకుని నివాళు లర్పించారు. హైదర్ గూడ మూసీ నది ఒడ్డున గల స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

## భారత దేశ చరిత్ర, ఔనత్యాన్ని భావితరాలకు అందజేసే విదంగా చూడాలి




పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

బుద్వేల్, మార్చి15(ప్రభాత ఉదయం): భారత దేశ చరిత్ర, ఔనత్యాన్ని భావితరాలకు అందజేసే విదంగా ఇతిహాస్ సంకలన్ సమితి(భారతీయ) దక్షిణపథ చేస్తున్న కృషి అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఇతిహాస్ సంకలన్ సమితి(భారతీయ) తెలం గాణ రాష్ట్రం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు రాజేంద్రనగర్ లోని తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహిస్తున్న దక్షిణపథ త్రూ ద ఏజెస్ - గ్లోరీ ఆఫ్ భారత్ అనే సెమినార్ ను శనివారం గవర్నర్ జిష్ణదేవ్ వర్మ ప్రారంభించి ప్రసంగించారు. భారతదేశ చరిత్ర గురించి భావి తరాలకు తెలవాలన్నారు. మన దేశ పాలకులు చేపట్టిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యావరణ సంబంధమైన అభివృది ఎంతో ఉందని గుర్తు చేశారు. భారతీయ ప్రాచీన చరిత్రలో అనేక దేవాలయాలు నిర్మించబడ్డాయని, ప్రాంతాలకను గుణంగా చెరువులు, నదులు ఏర్పాటు చేశారన్నారు. వాటన్నింటిని సాక్షాదారాలతో నేటి తరానికి అందిం చాల్సిన అవశ్యకత ఎంతైన ఉందన్నారు. చరిత్రలో పొందుపరచని అంశాలను సైతం గుర్తించి వాటిని భారత దేశ చరిత్రలో పొందుపరిచేవిదంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ అంటేనే ధార్మికతకు పుట్టినిల్లు లాంటిదన్నారు. బ్రిటీష్ వారు, మొఘలులు ఇలా అనేక పరాయి పాలకులు మన దేశాన్ని పరిపాలించినప్పటికీ మన దేశంలోని పూజలు, ఆచారాలు, కళలు, సాం ప్రదాయాలను కాపాడుకుంటు జీవించగలిగామన్నారు. వాటన్నింటిపై అధ్యయనం చేయాలన్నారు. భారతీయులకు స్వాభిమానం ఎక్కువ అని గుర్తు చేశారు. అది పొందుకునేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ అనే నినాదం వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరిలో ఆత్మనిబ్బర్ కలిగించే విధంగా కార్యక్రమాలు ఉండాలన్నారు. కార్యక్రమ ంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్.వి సుబ్రమణ్యం, అఖిల భారత ఇతిహాస్ సంకలన్ యాత్ర జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బాల్ ముకుంద్ పాండే, పాట్నా హై కోర్టు మాజీ చీఫ్ జస్టీస్ ఎల్ నర్సింహ్మారెడి, ఇతిహాస్ సంకలన్ సమితి(భారతీయ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వి.కిషన్ రావు, ప్రధాన కార్యదర్శి ఎం. వీరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## రెడిమిక్స్ ప్లాంట్ల తొలగింపులో

# ది సిటిజన్ కౌన్సిల్ కీలక పాత్ర

### కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావులు

రాజేంద్రనగర్,మార్చి15(ప్రభాత ఉదయం) మణికొండ మున్సిపాలిటీ పరిధిలో రెడిమిక్స్ ప్లాంట్లను తొలగించడం ఆహ్వానించదగ్గ విషయమని ది సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ,ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు,లు తెలిపారు.మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ పరిధిలోనీ హోల్ మార్క్ విసినియాకు చెందిన గౌతమ్ కృష్ణారెడ్డి,అశోక్,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్రావు,జైపాల్ రెడ్డి,సాయి,ఆదినారాయణ,కవిత,రాధిక,నందన,మనోహర్,నిరం జన్,శ్రీకాంత్,మై హోమ్ అవుతార్ కు చెందిన,నారాయణ,సుబ్బారెడ్డి,శ్రీధర్,రవి,మైధిలి,సుమిత్ లు,కమ్యూనిటీ ప్రజలు,సీనియర్ సిటిజన్స్ అపార్ట్మెంట్ వారు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ది సిటిజన్స్ కౌన్సిల్ ఎంతగానో పోరాటం చేసిందన్నారు.ఈ సందర్భంగా గడచిన మూడు సంవత్సరాలుగా ఈ అపార్ట్మెంట్స్ కు దగ్గరగా ఉన్న రెడీమిక్స్ ప్లాంట్ ను మూసివేయాలని పలుమార్లు అధికారులకు,అనధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఏ రకమైన చర్య తీసుకోకపోవడం చాలా శోచనీయమని వారు తెలిపారు.ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యుల చొరవతో రెండు రోజుల క్రితం గౌరవ హైకోర్టు వారు రెడీమిక్స్ ప్లాంటును మూసివేయాలని తీర్పు వెలువరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.కౌన్సిల్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని వివరించారు.ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో నివసిస్తున్న ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా,ది సిటిజన్ కౌన్సిల్ వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ ప్రాంత ప్రజానికానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించి నందుకు ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలిపారు.స్థానికంగా అధ్వానంగా ఉన్న రోడ్డు,పరిశుభ్రత సమస్యలను కూడా పరిష్కరించడానికి సహకరించాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బొమ్ము ఉపెంద్రనాథ్ రెడ్డి,కౌన్సిల్ సభ్యులు బొడ్డు శ్రీధర్,కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,సుమనళిని తదితరులు పాల్గొన్నారు.



# విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి15(ప్రభాత ఉదయం)ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం డిఈఓ అబ్దుల్ ఘని కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ గద్వాల్ లోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల మరియు ఇతర పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అడ్వాన్సుగా 10వ తరగతి సిలబస్ క్లాసులు ప్రారంభించడం జరిగిందని ఆరోపించారు. అదేవిధంగా 10వ తరగతి బుక్స్ రూ.12,875 చెల్లించి తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. ఇటువంటి పాఠశాలలో గుర్తింపు రద్దు చేయాలని ఏబీవీపీ ఎంఏఎల్ డి కళాశాల అధ్యక్షులు రఘువంశి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కార్యదర్శి మండ్ల నరేష్, సత్య రెడ్డి, నితిన్, తదితరులు పాల్గొన్నారు.



### తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల


# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి15(ప్రభాత ఉదయం)ధరూర్ మండలం జాంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రేవతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది నేడు ఉన్నత స్థానాలు అధిరోహించారు అని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో బాగా చదువుకుంటే మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకున్నవారు అవుతారని అన్నారు. నేటి సమాజంలో పిల్లలు సరైన పర్యవేక్షణ లేక పక్కదారి పడుతున్నారని అటువంటి వారిని సక్రమమైన మార్గంలో పెట్టడానికి ఇటువంటి సమావేశాలు ఎంతో ఉపకరిస్తాయని తెలిపారు. వేసవి దృష్ట్యా పిల్లలను చెరువులు, కుంటలు, బావుల వైపు వెళ్లకుండా పిల్లల పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌ను వెంటనే పర్మినెంట్ చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి15(ప్రభాత ఉదయం)ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ను వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏమేలమ్మ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీడబ్ల్యూఓ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్దాల నుండి ఐసిడిఎస్‌లో అంగన్వాడీ హెల్పర్స్‌గా పనిచేస్తూ గర్భిణీలకు చిన్నారులకు విశేషమైన సేవలు అందిస్తున్న మమ్మల్ని వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీలు అందిస్తున్న సేవలను గుర్తించి సుప్రీంకోర్టు గుజరాత్ హైకోర్టులు సైతం పర్మినెంట్ చేయాలని సూచనలు చేశారని గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో నూతన విద్యా విధాన చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నదని ఈ నిర్ణయాన్ని వెంటనే వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పిఎంశ్రీ పథకాన్ని వెంటనే రద్దు చేసి అంగన్వాడి లను పర్మినెంట్ చేయాలనే డిమాండ్ తో ఈనెల 18న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు జిల్లాలోని అంగన్వాడీలు హెల్పర్లు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పద్మమ్మ, రూపశ్రీ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.




చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి ఆలయంలో పూజలు చేస్తున్న నూతన ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమురయ్యలు

# శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న నూతన ఎమ్మెల్సీలు

చార్మినార్, మార్చి 15(ప్రభాత ఉదయం) చారిత్రాత్మక పాతబస్తీ చార్మినార్ వద్ద గల శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు ఇటీవల ఎన్నికైన నూతన ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమురయ్యలు. శనివారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్సీ ఎన్ రాంచందర్ రావు తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఎండకు ఎండుతూ... వానకు తడుస్తూ...

# ఆర్టీసి బస్సుల కోసం ప్రయాణికుల నిరీక్షణ

### జిల్లా కేంద్రంలో బస్సు షెల్టర్‌లు లేక ప్రయాణికుల ఇక్కట్లు

**ఎండకు ఎండుతూ... వానకు తడుస్తూ ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్సు కోసం ఎదురు చూడడానికి చాలా చోట్ల బస్ షెల్టర్లు లేవు. నిలువ నీడ లేక ప్రయాణికులు ఫ్లెక్సీలను ఆశ్రయిస్తున్నారు. ఇటు పాలకులు, అటు ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు.**



గద్వాల ఆర్టీసి బస్టాండ్

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి15(ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. నిలువ నీడ లేక పాట్లు పడుతున్నారు. బస్సుల కోసం రోడ్డుపైనే పడిగాపులు కాస్తున్నారు. ఇక ఒంటికి, రెంటికి వస్తే ఇక కష్టమే. నిత్యం వేలాది మంది గద్వాల పట్టణం మీదుగా కర్నూల్, హైదరబాద్, రాయచూరు తదితర ప్రాంతాలకు ఆర్టీసి బస్సులలోనే రాకపోకలు సాగిస్తుంటారు. జిల్లా కేంద్రంలో గద్వాల ఆర్టీసి బస్టాండ్ ఉన్నా పాతబస్టాండ్ రాయచూరు, ఆత్మకూరు వైపు), జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, రాజీవ్ చౌక్, (గద్వాల మున్సిపాలిటి ముందు) పలు ప్రాంతాలలో బస్సు షెల్టర్లు కరువయ్యాయి. వానలోనే తడుస్తు... ఎండలోనే ఎండుతూ నడిరోడ్డులో ఆర్టీసి బస్సుల కోసం ప్రయాణికులు వేచి చూస్తున్నారు. షెల్టర్లు లేని స్టాపుల్లో వృద్ధులు, చిన్నపిల్లలు నిలువు నీడ కోసం రోడ్డు పక్కన ఉన్న దుకాణాలను ఆశ్రయిస్తున్నారు. మరికొన్ని చోట్ల ఫ్లెక్సీలే ఆదారంగా నిలుస్తున్నారు. అంతర్జాతీయంగా గద్వాల చేనేత పట్టు చీరలకు గుర్తింపు ఉంది. పట్టు చీరల కొనుగోలు కోసం వివిధ ప్రాంతాల నుంచి గద్వాలకు వివిధ మార్గాలలో చాల మంది వినియోగదారులు గద్వాల రాకపోకలు సాగిస్తున్నారు. ఎక్కువగా కర్ణాటక, రాయలసీమ ప్రాంతాల నుంచి వస్తున్నారు. ఇంతటి ప్రాముఖ్యత గల గద్వాలలో ప్రయాణికులకు బస్‌షెల్టర్ ఏర్పాటు చేయకపోవడం దారుణమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమస్యపై ఎన్నిసార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేదని ప్రయాణికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా గద్వాల ఆర్టీసీ అధికారులు బస్ షెల్టర్లు లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేదంటే ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించే పరిస్థితి ఎదురవుతుందని మండిపడుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

### ప్రజాభిప్రాయ సేకరణలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

రాజేంద్రనగర్,మార్చి15(ప్రభాత ఉదయం) ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నామని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.శనివారం పార్టీ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా మై హెూమ్ అవతార్,హాల్ మార్క్ విసినియా అపార్ట్మెంట్స్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు.ఈ మేరకు స్థానికులు పలు సమస్యలను బీఆర్ ఎస్ నాయకుల దృష్టికి తీసుకొచ్చారు.ప్రధానంగా హెవీ ట్రక్కులు తిరిగిన కారణంగా రహదారి అధ్వాన స్థితిలో ఉందనీ,ఇక్కడ ప్రతి రోజు 30 స్కూల్ బస్సులు,ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు.మున్సిపాలిటీ సిబ్బంది తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు.హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సంబంధించిన కాండూట్ పై నుంచి మురుగు నీరు ప్రవహిస్తుందని,దీనివల్ల రాబోయే కాలంలో గండిపేట నుంచి వచ్చే మంచినీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని,హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఒకప్పుడు శుద్ధమైన మంచినీరు,చేపల కేంద్రంగా ఉన్న ముష్కిన్ చెరువు కలుషితమై దుర్గంధం వెలజలుతూ అన్యాక్రాంతం అవుతుందని,కావున హైడ్రా డిపార్ట్మెంట్,మెట్రో డెవలప్మెంట్ అథారిటీ వారు తక్షణమే స్పందించి ముష్కిన్ చెరువు ఎఫ్.టి.ఎల్,బఫర్ జోన్ లు నిర్ధారించి ఆ ప్రాంతాన్ని సుందరీకరణ కార్యక్రమం చేపట్టాలని కోరారన్నారు.ప్రజాభిప్రాయ సేకరణలో తెలుసుకున్న ప్రతి



సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మణికొండ నాయకులు కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,అందే లక్ష్మణ్ రావు,ముత్తంగి లక్ష్మయ్య,ఉపేంద్రనాథ్ రెడ్డి,కిరణ్ యాలాల,సుమనళిని,మహేందర్,బొడ్డు శ్రీధర్,కందాడ ప్రవీణ్ కుమార్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్‌లో మహిళా అఘోరి హల్చల్

### అఘోరిని అడ్డుకున్న పోలీసులు టోయింగ్ వాహనంతో హైదరబాద్‌కు తరలింపు



గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి15(ప్రభాత ఉదయం)అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న అలంపూర్ లోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల ప్రాంగణంలో ఉన్న శాలి పైల్వాన్ దర్గాను తొలగిస్తానని ఓ మహిళ నాగ సాధువు చేసిన వివాదస్పద వ్యాఖ్యల నేపథ్యంలో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. శనివారం ఉండవెల్లి మండలం బైరాపురం స్టేజ్ సమీపంలో కారులో వెళ్తున్న ఆఘోరీని పోలీసులు అదుపులోకి తీసుకుని, టోయింగ్ వాహనంతో హైదరాబాద్ కు తరలించారు. వివరాలిలా ఉన్నాయి. అలంపూర్ శ్రీ జోగులాంబ ఆలయాల సముదాయంలో ఉన్న శాలి పైల్వాన్ దర్గాను తొలగించి 5వ శక్తి పీఠం లో సనాతన ధర్మం కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మహిళల నాగ సాధువు చేసిన ఓ వీడియో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ నేపథ్యంలో శాంతి భద్రతలు తలెత్తకుండా శనివారం కారులో బయలుదేరిన అఘోరి వాహనాన్ని ఉండవెల్లి మండలం బైరాపురం చౌరస్తా సమీపంలో అలంపూర్, శాంతినగర్ సీఐలు రవి బాబు, టాటా బాబు, ఇద్దరు మహిళా ఎస్ఐల పోలీస్ బృందం అడ్డగించారు. అలంపూర్ శ్రీజోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు వెళ్లకుండా పోలీసులు ఆమెను అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. అఘోరిలకు శ్రీ జోగులాంబ అమ్మ వారి దర్శనానికి వెళ్లడానికి అనుమతి లేదా అని పోలీసులను ఆమె ప్రశ్నించింది. అఘోరి ఆలయాల వద్దకు వెళ్తానని పట్టుబట్టడంతో పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయాలని అఘోరి కి సూచించారు. వాహనాన్ని తనిఖీకి ఆమె నిరాకరించడంతో... మీ వాహనంలో కాకుండా పోలీస్ వాహనంలో వెళ్లి శ్రీజోగులాంబ అమ్మవారి దర్శనం చేసుకోవాలని సూచించారు. దీంతో ఆమె పోలీస్ వాహనంలో వెళ్లడానికి నిరాకరించింది. ఈ నేపథ్యంలో ఇక్కడి నుండి వెనుతిరిగి వెళ్లాలని పోలీసులు సూచించిన ఆమె వినలేదు. చేసేది ఏమి లేక ఆమె కారుతో పాటు ఆఘోరిని హైదరాబాద్ కు తరలించినట్లు సమాచారం. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా... ఆలయాలకు వెళ్లి పూజలు చేసుకోవడానికి ఎలాంటి అభ్యంతరం ఉండదని, ఇతర మతాలకు సంబంధించిన దర్గాలను కూల్చివేస్తానని చెప్పడం సమంజసం కాదని గద్వాల డీఎస్పీ మోగిలయ్య పేర్కొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో ఏఐ ప్రారంభించిన జిల్లా కలెక్టర్

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి15(ప్రభాత ఉదయం)ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు (%ూX%) వినియోగం ద్వారా బోధనను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దుతున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. శనివారం ఎర్రవల్లి మండలంలోని కొండేర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్ ఏఎక్స్ఎల్ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. ఏఐ ఆధారిత బోధన పద్ధతులను వీక్షించి, ఉపాధ్యాయులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాసాన్ని ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్‌గా మార్చేందుకు ఏఐ కీలకంగా సహకరిస్తుందని అన్నారు. విద్యార్థుల స్థాయిని అంచనా వేసి, వారికి అనుకూలమైన అభ్యాస విధానాలను రూపొందించి, బోధనను మరింత ప్రభావవంతంగా చేస్తుందని పేర్కొన్నారు.26 ప్రభుత్వ పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టుగా ఏఐ తరగతులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఫౌండషనల్ లిటరసీ, న్యూమెరసీ ప్రాథమిక విద్యా స్థాయిలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారిత డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రాథమిక స్థాయిలో రాయడం, చదవడం, సంఖ్యా పరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని తెలిపారు. పాఠశాలల్లో కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పూర్తి స్థాయి ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల కోసం సమర్థవంతంగా ఉపయోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహీల్దార్ నరేష్, ఎంఈవో అమీర్ పాష, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, జిల్లా కోఆర్డినేటర్ ఎస్తర్ రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు

గద్వాల టౌన్,మార్చి15(ప్రభాత ఉదయం)బీఎస్పీ వ్యవస్థాపకుడు దివంగత కాన్షీరాం జయంతి వేడుకలు శమివారం గద్వాలలో ఘనంగా నిర్వహించారు. గద్వాలలో అంబేద్కర్ చౌరస్తాలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నేతలు ఆధ్వర్యంలో కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బహుజన సమాజాన్ని ఏకం చేయడం కోసం సైకిల్ యాత్రను చేపట్టాడన్నారు. బహుజన రాజ్యాన్ని స్థాపించి, దేశంలోనే పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ఒక మహిళను ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షీరాం పోరాటాలే స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు, బహుజన రాజ్యసమితి నాయకులు వాల్మీకి, వినోద్,కొళ్ల ఉస్సేన్, ప్రజాఫ్రంట్ నాయకులు ప్రభాకర్, అతికూర్ రహిమన్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉప్పేర్ సుభాన్,అంగడి బసవరాజు,టిఆర్ఎస్వీ జిల్లా నాయకులు కురువ పల్లయ్య, టవర్ మక్బూల్, యూత్ కాంగ్రెస్ నాయకులు ధరూర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608